సంపుటి :02 సంచిక :178 పేజీలు :06 వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com Voice of the people

శనివారం 06, సెప్టెంబర్ 2025

## పాతకక్షలతోనే బాసిత్ హత్య

- కారులో తీసుకెళ్లి మేడారం అటవీప్రాంతంలో మర్డర్
- కత్తితో పొడిచి చంపి ఆ తర్వాత మృతదేహంపై పెట్రోల్ పోసి నిప్పు
- ఆరుగురు నిందితుల అరెస్టు
- భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు వెల్లడి

04



- గ్రీన్ ఫీల్డ్ హైవేతో పాటు 4 నేషనల్ హైవేలు
- మామునూరు ఎయిర్పోర్ట్ అందుబాటులోకి వస్తే మహర్దశ
- నిర్మాణాలు పూర్తయితే వాణిజ్య, పారిశ్రామిక అభివృద్ధి
- ఊపందుకోనున్న రియల్ ఎస్టేట్ రంగం

# ఓరుగల్లు చుట్టూ భారత మాల

02

### ఉమ్మడి జిల్లాతో 5 జాతీయ రహదారుల అనుసంధానం

కాకతీయుల వైభవానికి చిరునామా అయిన ఉమ్మడి వరంగల్ జిల్లా ఇప్పుడు సరికొత్త చరిత్రకు శ్రీకారం చుట్టబోతున్నది. గతంలో రవాణా, వాణిజ్య రంగాల్లో వెనుకబడిన ప్రాంతంగా ఉన్న ఈ గడ్డ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జాతీయ రహదారుల మహా 'భారత మాల ఎక్స్‌ప్రెస్' ప్రాజెక్టులతో తన రూపురేఖలు మార్చుకోనున్నది. ఐదు ప్రధాన జాతీయ రహదారుల అనుసంధానం, భారత్ మాల ప్రాజెక్టు విస్తరణ, మామునూరు విమానాశ్రయం పునరుద్ధరణ పూర్తయితే ఉమ్మడి జిల్లా దేశంలోనే అతిపెద్ద రవాణా, వాణిజ్య, పారిశ్రామిక కేంద్రంగా మార్చబోతున్నదని నిపుణులు అంచనా వేస్తున్నారు. గ్రేటర్ వరంగల్ ఇకపై ఖమ్మం, సిద్దిపేట, కరీంనగర్, హైదరాబాద్, భూపాలపల్లి, మంచిర్యాల, సూర్యాపేటతో ఐదు ప్రధాన జాతీయ రహదారుల ద్వారా నేరుగా అనుసంధానం కానుంది. ఇప్పటికే కొన్ని పనులు ప్రారంభం కాగా, మరికొన్ని ప్రాజెక్టులు వేగంగా పనులు పూర్తి చేసుకుంటున్నాయి.

–అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి



# బైబై.. బడా గణేశా!

హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ లో భక్తుల పూజలు అందుకున్న శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతి (బడా గణపతి) గంగమ్మ ఒడికి చేరుకున్నాడు. శనివారం సరిగ్గా మధ్యాహ్నం 1.30 గంటలకు పోలీసుల బందోబస్తు మధ్య జీహెచ్ఎంసీ గణనాథుడిని నిమజ్జనం చేశారు. గణపతి నిమజ్జన ప్రక్రియను చూసేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు బారులుతీరారు. దీంతో నగర నడిబొడ్డున ఉన్న హుస్సేన్ సాగర్ ప్రాంతం జన సందోహంగా మారింది. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన మహా గణపతి శోభాయాత్ర రాజ్‌దూత్ సర్కిల్, టెలిఫోన్ భవన్, తెలుగు తల్లి ఫ్లై ఓవర్, తెలంగాణ సచివాలయం, ఎన్టీఆర్ గార్డెన్స్ మీదుగా మధ్యాహ్నం 12.05 గంటలకు బాహుబలి క్రేన్ వద్దకు చేరుకున్నది. అక్కడ భక్తులుఉ మహా గణపతికి మహా హారతి ఇచ్చి హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనం చేశారు. 1:45 గంటలకు నిమజ్జన ప్రక్రియ ముగిసింది.

- అక్షరదర్బార్, హైదరాబాద్




## గుండెలు గుబేల్.. అనేంత డ్రగ్స్

- ఒకటి కాదు.. రెండు కాదు... 32 వేల లీటర్ల ముడిసరుకు స్వాధీనం
- పట్టుబడిన మాల్ విలువ అక్షరాలా రూ.12 వేల కోట్లు
- మేడ్చల్ జిల్లాలోని తయారీ కేంద్రంలో దాడులు
- 13 మందిని అరెస్టు చేసిన మహారాష్ట్ర క్రైం బ్రాంచ్ పోలీసులు

2లో..

## టర్మినేటెడ్ ఉద్యోగులకు మళ్లీ కొలువులు

సింగరేణి పరిధిలో 43 మందికి అవకాశం



3లో..

## దేవాలయాల అభివృద్ధే ధ్యేయం



- రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ
- రూ.4.35 కోట్లతో 6 దేవాలయాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

03

# గుండెలు గుబేల్.. డ్రగ్స్

- 32 వేల లీటర్ల ముడిసరుకు స్వాధీనం
- పట్టుబడిన మాల్ విలువ అక్షరాలా రూ.12 వేల కోట్లు
- మేడ్చల్ జిల్లాలోని తయారీ కేంద్రంలో దాడులు
- 13 మందిని అరెస్టు చేసిన మహారాష్ట్ర క్రైం బ్రాంచ్ పోలీసులు

అక్షరదర్బార్, హైదరాబాద్: ఒకటి లేదా అర డ్రగ్స్ పట్టుబడితేనే మనం వామ్మో అంటాం.. అలాంటిది ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా 32 వేల లీటర్ల ముడిసరుకు పట్టుబడింది. పట్టుబడిన ముడిసరుకును ప్రాసెసింగ్ చేసి అమ్మితే, దాని విలువ రూ.12 వేల కోట్ల వరకు ఉంటుందని అంచనా. దాడుల్లో పోలీసులు 13 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నారు. మహారాష్ట్ర క్రైమ్ బ్రాంచ్ పోలీసులు పక్కా సమాచారంతో తెలంగాణలోని మేడ్చల్ జిల్లాలో దాడులు నిర్వహించి పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్ర పోలీసులకు గత నెలలో ఓ విదేశీయుడు డ్రగ్స్‌తో పట్టుబడ్డాడు. అతని నుంచి రూ. 25 లక్షల విలువైన డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఆ విదేశీయుడు ఇచ్చిన సమాచారంతో అక్కడి పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. పక్కా సమాచారంతో శనివారం మేడ్చల్‌లో దాడులు చేశారు. ఫ్యాక్టరీ నుంచి ఇప్పటికే కొన్ని వేల కోట్ల డ్రగ్స్ దందా జరిగినట్లు తెలుస్తుంది. తాజాగా జరిపిన దాడుల్లో రూ.12 వేల కోట్ల విలువైన 32 వేల లీటర్ల డ్రగ్స్ ముడిసరుకును పోలీసులు సీజ్ చేశారు. మిథైల్ నెడియాక్సీ, మెథాంఫెటమైన్ వంటి పదార్థాలను సీజ్ చేశారు. దందా చేసేవారు ఫ్యాక్టరీలో తయారైన డ్రగ్స్ వివిధ ప్రాంతాలకు తరలిస్తున్నట్లు తేలింది. ఎక్స్‌టాసీ, మోలీ, ఎక్స్‌టీసీ పేర్లతో డ్రగ్స్‌ను నిందితులు సరఫరా చేస్తున్నారు.





అక్షర దర్బార్ Voice of the people



# ఓరుగల్లు చుట్టూ భారత మాల

- ఉమ్మడి జిల్లాతో 5 జాతీయ రహదారుల అనుసంధానం
- గ్రీన్ ఫీల్డ్ హైవేతో పాటు 4 నేషనల్ హైవేలు
- మామునూరు ఎయిర్పోర్ట్ అందుబాటులోకి వస్తే మహర్దశ
- నిర్మాణాలు పూర్తయితే వాణిజ్య, పారిశ్రామిక అభివృద్ధి
- ఊపందుకోనున్న రియల్ ఎస్టేట్ రంగం

**అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి :**

కాకతీయుల వైభవానికి చిరునామా అయిన ఉమ్మడి వరంగల్ జిల్లా ఇప్పుడు సరికొత్త చరిత్రకు శ్రీకారం చుట్టబోతున్నది. గతంలో రవాణా, వాణిజ్య రంగాల్లో వెనుకబడిన ప్రాంతంగా ఉన్న ఈ గడ్డ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జాతీయ రహదారుల మహా 'భారత మాల ఎక్స్‌ప్రెస్' ప్రాజెక్టులతో తన రూపురేఖలు మార్చుకోనున్నది. ఐదు ప్రధాన జాతీయ రహదారుల అనుసంధానం, భారత్ మాల ప్రాజెక్టు విస్తరణ, మామునూరు విమానాశ్రయం పునరుద్ధరణ పూర్తయితే ఉమ్మడి జిల్లా దేశంలోనే అతిపెద్ద రవాణా, వాణిజ్య, పారిశ్రామిక కేంద్రంగా మార్చబోతున్నదని నిపుణులు అంచనా వేస్తున్నారు. గ్రేటర్ వరంగల్ ఇకపై ఖమ్మం, సిద్ధిపేట, కరీంనగర్, హైదరాబాద్, భూపాలపల్లి, మంచిర్యాల, సూర్యాపేటతో ఐదు ప్రధాన జాతీయ రహదారుల ద్వారా నేరుగా అనుసంధానం కానుంది. ఇప్పటికే కొన్ని పనులు ప్రారంభం కాగా, మరికొన్ని ప్రాజెక్టులు వేగంగా పనులు పూర్తి చేసుకుంటున్నాయి.

## - రియల్ ఎస్టేట్ కు ఊతం..

జాతీయ రహదారులు అందుబాటులోకి వస్తే వరంగల్ కేవలం ఒక విద్యా కేంద్రమే కాకుండా, ఒక పారిశ్రామిక హబ్‌గానూ మారే అవకాశం ఉంది. ఇప్పటికే అనేక ఐటీ, రియల్ ఎస్టేట్ కంపెనీలు వరంగల్‌పై దృష్టి పెట్టాయి. హైదరాబాద్ నగరంలా భూముల ధరలు పెరగనున్నాయి. తద్వారా రియల్ ఎస్టేట్ కూ ఊతం లభించనున్నది. ఉమ్మడి జిల్లాలో భారీగా పెట్టుబడులు పెరిగే అవకాశం ఉంది. మెరుగైన రవాణా వ్యవస్థ అందుబాటులోకి వస్తే పారిశ్రామికవేత్తలు మరిన్ని చిన్న, మధ్య తరహా పరిశ్రమలు నెలకొల్పే అవకాశాలు ఉన్నాయి. తద్వారా స్థానికులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెరగనున్నాయి.

1) ఎన్హెచ్ 765 డీజీ (ఎల్కతుర్తి – సిద్దిపేట): రూ.578.85 కోట్లతో చేపట్టిన ఈ ప్రాజెక్టు 82% పనులు పూర్తి చేసుకుంది. ఇది పూర్తయితే వరంగల్ నుంచి సిద్దిపేట, హైదరాబాద్ ప్రయాణం మరింత సులభతరం అవుతుంది.

2)ఎన్హెచ్ 563 (వరంగల్ – కరీంనగర్): రూ.2,400 కోట్లతో నిర్మిస్తున్న ఈ మార్గం ఉత్తర తెలంగాణ జిల్లాల ప్రజలకు వరంగల్ తో నేరుగా వాణిజ్య, విద్యా సంబంధాలను పెంచుతుంది.

3) ఎన్‌ఎచ్ 353 సీ (గూడెప్పాడు – చెల్పూర్): ఈ ప్రాజెక్టు వల్ల భూపాలపల్లి జిల్లాకు వరంగల్ నుంచి రవాణా వసతి మరింత మెరుగుపడనుంది. ఇది పారిశ్రామిక ప్రాంతాలను అనుసంధానించే కీలక మార్గంగా మారనుంది.

4) ఎన్హెచ్ 563 (వరంగల్ – ఖమ్మం): ఈ రహదారి విస్తరణ వల్ల దక్షిణ తెలంగాణ, ఆంధ్రా జిల్లాలతో వాణిజ్య సంబంధాలు పెరుగుతాయి.

5) గ్రీన్ ఫీల్డ్ ప్రాజెక్ట్ వరం..

కొత్త రహదారుల మధ్యలో అతి ముఖ్యమైనది నాగపూర్ – విజయవాడ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ ప్రెస్ హైవే. ఇది నాగపూర్, వరంగల్, విజయవాడ నగరాలను కలుపుతూ దేశ రాజధాని ఢిల్లీకి అనుసంధానమవుతుంది. గ్రీన్ ఫీల్డ్ కారిడార్ వరంగల్ ను దేశీయ రవాణా మ్యాప్ లో ఒక కేంద్ర బిందువుగా నిలుపనున్నది. హైవేతో కేవలం రవాణా సౌలభ్యమే కాకుండా ఈ మార్గంలో కొత్త లాజిస్టిక్ పార్కులు, పారిశ్రామిక వాడల స్థాపనకు ఊతమిస్తుంది.

## - విమానాశ్రయంతో చేంజ్..



**జాతీయ రహదారులతో పాటు మామునూరు విమానాశ్రయం కూడా అందుబాటులోకి వస్తే ఉమ్మడి జిల్లా మరింత అభివృద్ధి సాధించనున్నది. ఎయిర్ పోర్టు అందుబాటులోకి వస్తే ఖమ్మం, సూర్యాపేట, జనగామ, కరీంనగర్ వంటి ఉమ్మడి జిల్లా ప్రజలకు విమాన ప్రయాణానికి హైదరాబాద్ పై ఆధారపడాల్సిన అవసరం తగ్గుతుంది. రహదారులు, విమానాశ్రయం కలయికతో వరంగల్ అభివృద్ధి పరుగులు పెట్టడం ఖాయం. ఈ ప్రాజెక్టులు పూర్తయ్యాక, వరంగల్ తెలంగాణలో హైదరాబాద్ తర్వాత రెండో అతిపెద్ద అభివృద్ధి కేంద్రంగా నిలవనుందనడంలో ఏమాత్రం సందేహం లేదు.**

# రౌతు రమేష్ కు సన్మానం

అక్షరదర్బార్, హనుమకొండ: గత 33 సంవత్సరాల క్రితం విద్యుత్ సంస్థలో హెల్పర్ గా ఉద్యోగంలో చేరి లైన్ ఇన్ స్పెక్టర్ గా ఇటీవల పదవీ విరమణ చేసిన రౌతు రమేష్ కుమార్ ను శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ బండ ప్రకాష్ ఘనంగా సన్మానించారు. శనివారం హనుమకొండలోని ఎమ్మెల్సీ బండా ప్రకాష్ తన క్యాంపు కార్యాలయంలో పూలబొకే, శాలువాతో రమేష్ కుమార్ ను సన్మానించారు. రమేష్ ఒకపక్క ఉద్యోగం చేస్తూనే మరో పక్క దళిత బహుజనుల కోసం నిరంతరం పోరాటం చేసిన వ్యక్తి అని ఆయన అభిప్రాయపడ్డారు రాబోయే కాలంలో పేద ప్రజల కోసం తన శక్తి వంచన లేకుండా కృషి చేయాలని, వారి సమస్యలు పరిష్కారం కోసం నిరంతర పాటుపడాలని ఆయన కోరారు. అనేక సంవత్సరాలుగా పేద ప్రజల కోసం పరితపించిన వ్యక్తి రమేష్ కుమార్ అని ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణకుమార్, జడల రవి, కే కృష్ణ, పులి రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు



# 'స్థానికంలో గెలుపే లక్ష్యం'

అక్షరదర్బార్, వెంకటాపురం: రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని ములుగు జిల్లా హ్యూమన్ రైట్స్ ఆర్టీఐ ఛైర్మన్ కిరణ్ కుమార్ వర్మ పిలుపునిచ్చారు. శనివారం వెంకటాపురం మండల ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో యూరియా కొరతలేదని, అయినప్పటికీ బీఆర్ఎస్ పార్టీ దుష్ప్రచారం చేస్తోందని ఆరోపించారు. ఖరీఫ్ సీజన్‌లో అవసరమైన 800 మెట్రిక్ టన్నులలో ఇప్పటికే 600 టన్నులు రైతులకు అందజేశామని, అదనంగా నిల్వ కోసం చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని, దానివల్లే స్థానిక ఎన్నికల్లో వారికి మరోసారి ఓటమి తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు చిట్టిమల్ల దేవాయాసం రమేష్, సురేష్, బోటా విజయ్, షేక్ షంషుద్దీన్, సువ్వ వెంకటేష్, చల్లూరి పాండురంగ తదితరులు పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ నేతల పరామర్శ..

అక్షర దర్బార్, చిట్యాల: భూపాలపల్లి బాంబుల గడ్డ వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో భావుసింగ్‌పల్లి గ్రామానికి చెందిన కాల్వల సంజీవ్, కొడపాక నర్సయ్యలు మృతి చెందగా, వారి కుటుంబాలను చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి శనివారం పరామర్శించారు. కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా భావుసింగ్‌పల్లి కాంగ్రెస్ నాయకులు నందరాజు, ఐలయ్య, భీమ్ రావు, తిరుపతి రావు తదితరులు పాల్గొన్నారు.



# ఉత్తమ ఉపాధ్యాయుడికి ఎమ్మెల్యే సత్కారం

అక్షరదర్బార్, మొగుళ్లపల్లి: డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం శనివారం జరిగింది. మొగుళ్లపల్లి మండలానికి చెందిన ఉపాధ్యాయుడు ప్రవీణ్‌ను స్థానిక ఎమ్మెల్యే జీఎస్సార్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఘనంగా సత్కరించారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన ఆయనను పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.






# దేవాలయాల అభివృద్దే ధ్యేయం

- రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ
- రూ.4.35 కోట్లతో 6 దేవాలయాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



పూజలు చేస్తున్న మంత్రి కొండా సురేఖ

అక్షరదర్బార్, వరంగల్: రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్దే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణతో ముందుకు సాగుతోందని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శనివారం మంత్రి కొండా సురేఖ వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఆరు దేవాలయాలకు రూ.4.35 కోట్ల వ్యయంతో చేపట్టే అభివృద్ధి పనులకు నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదలతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా దేశాయిపేటలోని శ్రీ రంగనాథస్వామి ఆలయంలో స్వామి వారి జన్మదినం సందర్భంగా కోటి దీపాలను వెలిగించే కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ పాల్గొని ఒత్తులు వెలిగించారు. అనంతరం మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ మట్టేవాడ భోగేశ్వర స్వామి దేవాలయం, దేశాయిపేట రంగనాయక స్వామి దేవాలయం, కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయం, గోవిందరాజుల గుట్ట వద్ద ఆంజనేయ స్వామి దేవాలయం నిర్మాణం, కాశీ విశ్వేశ్వర రంగనాయక స్వామి దేవాలయం కాశిబుగ్గ, అబ్బనికుంటలోని మహేశ్వరి దేవాలయాల అభివృద్ధి నవీకరణ పనులకు నేడు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ప్రతి దేవాలయాన్ని అభివృద్ధి చేస్తామని మంత్రి తెలిపారు. భక్తులకు సౌకర్యార్థంగా ఉండే విధంగా ప్రణాళికబద్దంగా ఆలయాల్లో నిర్మాణాలు చేపట్టాలని, ఆలయాలకు రంగులు వేసి కొత్తదనాన్ని తీసుకోరావాలని ఈ సందర్భంగా మంత్రి అధికారులకు సూచించారు. తూర్పు నియోజకవర్గానికి 18 దేవాలయాల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేశామని, అందులో భాగంగా నేడు ఆరు దేవాలయాల అభివృద్ధి పనులను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. మిగిలిన దేవాలయాల అభివృద్ధి పనులకు త్వరలో శంకుస్థాపన చేస్తామన్నారు. దశలవారీగా అన్ని ఆలయాల అభివృద్ధి, పునరుద్ధరణ చేయడతామని తెలిపారు. కార్యక్రమాల్లో కార్పొరేటర్లు రామ తేజస్వి శిరీష్, కావేటి కవిత, చింతాకుల అనిల్ కుమార్, ఓని స్వర్ణలత భాస్కర్, సోమిశెట్టి ప్రవీణ్ కుమార్, ఎండోమెంట్ అధికారి సునీత పాల్గొన్నారు.



# ప్రాణాంతకంగా మొబైల్ వాడకం

## –ఎంపీడీవో జయశ్రీ

అక్షరదర్బార్, చిట్యాల : మొబైల్ ఫోన్ వాడకం హద్దులు దాటిపోవడంతో అది పిల్లలకు ప్రాణాంతకంగా మారుతోందని చిట్యాల ఎంపీడీవో జయశ్రీ ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం మండల సమైక్య కార్యాలయంలో ఉమెన్ హబ్ ఆధ్వర్యంలో జరిగిన మహిళా సాధికారత అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ, సోషల్ మీడియా దుర్వినియోగం, సైబర్ నేరాలపై జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా మహిళా సాధికారత ఇంచార్జ్ అనూష, డీహెచ్‌డబ్ల్యూ జెండర్ స్పెషలిస్ట్ మమత, చైల్డ్ హెల్ప్‌లైన్ కళావతి తదితరులు ప్రభుత్వ పథకాలు, చట్టాలు, హెల్ప్‌లైన్ నంబర్ల గురించి వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి, ఏపీఎం మంజుల, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# టర్మినేటెడ్ ఉద్యోగులకు మళ్లీ కొలువులు

## - సింగరేణి పరిధిలో 43 మందికి అవకాశం

అక్షరదర్బార్, హైదరాబాద్: సింగరేణి సంస్థలో జూనియర్ మైనింగ్ ఇంజినీర్ ట్రైనీలుగా (జేఎంఈటీ) పనిచేసి వివిధ కారణాల వల్ల టర్మినేషన్ (తొలగింపు)కు గురైన 43 మంది ట్రెయినీలకు యాజమాన్యం మళ్లీ అవకాశం కల్పించింది. సంస్థ ఛైర్మన్, సీఎండీ ఎన్ బలరామ్ ఆదేశాల మేరకు శనివారం డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్, యాజమాన్యం, గుర్తింపు పొందిన కార్మిక సంఘం మధ్య కుదిరిన త్రైపాక్షిక ఒప్పందం ప్రకారం.. వారందరికీ మళ్లీ కొలువులు ఇచ్చారు. వీరంతా తిరిగి హై పవర్ కమిటీ ముందుకు వెళ్లి అవసరమైన పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది. అలాగే వైద్య పరీక్షల్లో అర్హత సాధించాల్సి ఉంటుంది. ఉద్యోగాలు పొందిన వారు క్రమశిక్షణతో పనిచేసి, సంస్థకు ఉత్తమ సేవలు అందించాలని సీఎండీ పిలుపునిచ్చారు.

# ప్రజా సమస్యలపై సీపీఎం పాదయాత్ర




అక్షరదర్బార్, వెంకటాపురం: భద్రాచలం–వెంకటాపురం రహదారి అధ్వానంగా తయారవడంతో రూ.100 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో పాదయాత్ర ప్రారంభమైంది. శనివారం యాకన్నగూడెం వద్ద రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి యాత్రకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన, జిల్లా కార్యదర్శి బి.రెడ్డి సాంబశివ మాట్లాడుతూ భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు ప్రజా సమస్యల పరిష్కారంలో విఫలమయ్యారని విమర్శించారు. రహదారి దుర్భర స్థితి కారణంగా బస్సులు నిలిపివేయడంతో ఉద్యోగులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రోడ్డుకు నిధులు కేటాయించే వరకు ఉద్యమం కొనసాగుతుందని హెచ్చరించారు. పాదయాత్ర ఆదివారం అంబేద్కర్ సెంటర్ చేరి సభతో ముగియనుంది. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) నేతలు గ్యానం వాసు, కుమ్మరి శ్రీను, తోట నాగేశ్వరరావు, కుంజా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ‘శ్రీ వేద’లో గురుపూజోత్సవం



అక్షరదర్బార్, శాయంపేట: శాయంపేట మండలం పెద్దకొడపాక శ్రీ వేద పాఠశాలలో శనివారం గురుపూజోత్సవం ఘనంగా జరిగింది. హెచ్ఎం విజయ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు గురువులకు దుస్తులు బహుకరించి ఆశీస్సులు పొందగా, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.

# విజయ్ శంకర్ ఝా మృతి తీరని లోటు

అక్షర దర్బార్, నర్సంపేట: ఎంసీపీఐ(యూ) పార్టీ మాజీ పోలిట్ బ్యూరో సభ్యుడు, కేంద్ర కమిటీ శాశ్వత ఆహ్వానితుడు కామ్రేడ్ విజయ్ శంకర్ ఝా (88) మృతి ప్రజా ఉద్యమాలకు, కమ్యూనిస్టు ఉద్యమాలకు తీరని లోటని పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. నర్సంపేటలో జరిగిన సంతాప సభలో ఆయన పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. ఝా జీవితమంతా కార్మిక, రైతు ఉద్యమాలకు అంకితం చేశారని, ఆయన ఆశయ సాధనకే నిజమైన నివాళి అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# మీకు డబ్బులు ఇస్తే.. నాకేంటి..?

- చర్లపల్లి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి అవినీతి
- చేసిన పనులకు నిధులు జమ అయినా.. ఇంకా అందలేదని గ్రామస్తుల ఆగ్రహం
- కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్


చర్లపల్లి మాజీ సర్పంచ్ చాడ తిరుపతిరెడ్డి

అక్షర దర్బార్, పరకాల: నడికూడ మండలానికి చెందిన చర్లపల్లి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి అవినీతి, వేధింపులపై తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామంలో గ్రామపంచాయతీ భవనం నిర్మాణం, ఇంకుడు గుంతలు వంటి పనులకు 2025 ఆగస్టు 23వ 10 లక్షలు, అదేవిధంగా ఒక ముగ్గురు చేసిన పనులకు దాదాపుగా 270000 వరకు ఈజీఎస్ నిధులు జమ అయినప్పటికీ, ఇప్పటి వరకు డబ్బులు అందలేదని వారు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై చర్లపల్లి మాజీ సర్పంచ్ చాడ తిరుపతి రెడ్డి ఆవేదన వ్యక్తం చేస్తూ"అప్పులు తీసుకొచ్చి అభివృద్ధి పనులు చేస్తే జమ అయిన డబ్బులు ఇవ్వకుండా, 'మీకు మీ డబ్బులు ఇస్తే, నాకు ఏమి ఇస్తారు?' అంటూ గత 15 రోజులుగా పంచాయతీ కార్యదర్శి సతాయిస్తున్నాడని తీవ్రంగా మండిపడ్డారు. సదరు కార్యదర్శిపై తక్షణమే విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ సర్పంచ్ అధికారులను కోరారు.గ్రామస్తులు కూడా ఈ అక్రమాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



# ఉత్తమ ఉపాధ్యాయుడికి అవార్డు అందజేత

అక్షర దర్బార్ శాయంపేట : భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శాయంపేట మండలం పెద్దకోడెపాక గ్రామానికి చెందిన పైండ్ల రఘుపతి గత 13 సంవత్సరాలుగా మొగుళ్ళపల్లి మండలంలోని కొరికిశాల గ్రామంలో సాంఘిక శాస్త్రం పండితుడిగా పనిచేస్తున్నాడు. అతని సేవలకు గాను జిల్లా కలెక్టర్ మరియు స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డును అందుకున్నారు. అవార్డు రావడం పట్ల గ్రామస్తులు మరియు ప్రజా ప్రతినిధులు వర్షం వ్యక్తం చేస్తున్నారు.



# పంగిడిపల్లిలో లడ్డూ రూ.28516

అక్షర దర్బార్, టేకుమట్ల: జయశంకర్ భూపాలపల్లి జిల్లా పంగిడిపల్లి గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయంలో వినాయక చవితి సందర్భంగా నిర్వహించిన లడ్డు వేలం పాట విజయవంతంగా జరిగింది. ఈ వేలంలో గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. చివరికి మంకుర్తి కుమార్ గారు రూ. 28,516 రూపాయలకు లడ్డును గెలుచుకున్నారు.

# ఓటరు జాబితాపై అభ్యంతరాలు తెలపండి

అక్షర దర్బార్, మల్హర్: ఓటరు జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే రాతపూర్వకంగా తెలపాలని మండల ఇంచార్జి ఎంపీడీవో శ్రీరామ్ మూర్తి కోరారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ముసాయిదా ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్ల వివరాలు ప్రదర్శించామని తెలిపారు. సెప్టెంబర్ 8న ఉదయం 11 గంటలకు రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

# శాయంపేట ఉపాధ్యాయులకు జిల్లా స్థాయి అవార్డులు

అక్షర దర్బార్, శాయంపేట: ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లాలో శాయంపేట మండలంలోని నలుగురు ఉపాధ్యాయులు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపికయ్యారు. అవార్డులు పొందిన వారు: శ్రీమతి అల్లం మాధవి (జిహెచ్ఎం, నేరేడుపల్లి), శేఖర్ బాబు (ఎస్ఏ ఇంగ్లీష్, జెడ్పీ హెచ్ఎస్ శాయంపేట గర్ల్స్), ఎస్ ఉదయశ్రీ (ఎస్ఏ తెలుగు, జడ్పీ హెచ్ఎస్ శాయంపేట బాయ్స్) మరియు శ్రీ చల్ల అశోక్ (ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం, ఎంపీపీ ఎస్ శాయంపేట) గా పేర్కొన్నారు. అవార్డు గ్రహీతలు హనుమకొండ జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి, మండల విద్యాధికారి మరియు ఉపాధ్యాయ మిత్రుల సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. వారు ప్రభుత్వ విద్యారంగ పటిష్టతకు మరింత ఉత్సాహంతో పనిచేస్తూ శాయంపేట విద్యా శాఖకు మంచి పేరు తెస్తామని హామీ ఇచ్చారు.

# పాతకక్షలతోనే బాసిత్ హత్య

- కారులో తీసుకెళ్లి మేడారం అటవీప్రాంతంలో మర్డర్
- కత్తితో పొడిచి చంపి ఆ తర్వాత మృతదేహంపై పెట్రోల్ పోసి నిప్పు
- ఆరుగురు నిందితుల అరెస్టు
- భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు వెల్లడి




అక్షరదర్బార్, భూపాలపల్లిక్రైమ్: జిల్లా కేంద్రమైన భూపాలపల్లిలో సంచలనం సృష్టించిన యువకుడు ఎండీ బాసిత్ కిడ్నాప్, హత్య కేసులో పోలీసులు ఆరుగురు నిందితులను అరెస్టు చేశారు. పాతకక్షలతోనే యువకుడు ఎండీ బాసిత్ హత్య జరిగిందని భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు వెల్లడించారు. బాసిత్ ను కిడ్నాప్ చేసిన నిందితులు అతన్ని కత్తితో పొడిచి చంపి ఆ తర్వాత మృతదేహంపై పెట్రోల్ పోసి నిప్పంటించినట్లు ఆయన తెలిపారు. భూపాలపల్లిలోని రాజీవ్ నగర్ కాలనీకి చెందిన యువకుడు ఎండీ బాసిత్ ఈ నెల 3న కిడ్నాప్ నకు గురికావడం, ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారం సమీపంలో శుక్రవారం ఆయన మృతదేహాన్ని పోలీసులు గుర్తించిన విషయం తెలిసిందే. భూపాలపల్లిలో కలకలం రేపిన బాసిత్ హత్యపై శనివారం స్థానిక డీఎస్పీ సంపత్ రావు మీడియాకు వివరాలను వెల్లడించారు. బాసిత్ హత్య కేసులో ఆరుగురు నిందితులను అరెస్టు చేసినట్లు ఆయన ప్రకటించారు. భూపాలపల్లిలోని శాంతినగర్ కు చెందిన డ్యాన్స్ మాస్టర్ రాధాపాక భాస్కర్ బాబు, బుస్స ప్రశాంత్, సింగరేణి అప్రెంటిస్ గాజుల కుశాల్, టీ2 క్వార్టర్, యాదవ్ కాలనీ, సుభాష్ కాలనీకి చెందిన ప్రైవేట్ ఉద్యోగులు పందిల్ల శ్రావణ్ అలియాస్ పవన్, బరిగల ప్రణయ్, చొప్పరి నవీన్ అరెస్ట్ అయిన నిందితుల్లో ఉన్నట్లు డీఎస్పీ తెలిపారు. ఈ ఆరుగురు నిందితులు బాసిత్ ను భూపాలపల్లి నుంచి కారులో తీసుకెళ్లి మేడారం శివారులో అటవీ ప్రాంతంలో కత్తితో పొడిచి చంపి ఆ తర్వాత మృతదేహంపై పెట్రోల్ పోసి నిప్పు అంటించారని సంపత్ రావు పేర్కొన్నారు. పాతకక్షలతోనే ఈ ఆరుగురు కలిసి మృతుడిని హత్య చేసినట్లు తెలిపారు. అదుపులోకి తీసుకున్న నిందితులను ఆరుగురిని విచారణ జరిపి కోర్టులో హాజరు పరిచినట్లు చెప్పారు ఈ కార్యక్రమంలో భూపాలపల్లి పట్టణ సీఐ డి నరేష్ కుమార్, ఎస్సై సాంబమూర్తి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి: ఆకినపల్లి గ్రామానికి చెందిన బండి గోపి (మద్యానికి బానిస) ఆర్థిక సమస్యలతో విసిగిపోయి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. శుక్రవారం మద్యం మత్తులో కౌలుకు తీసుకున్న పొలంలో విషం సేవించగా, శనివారం ఉదయం చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు మొగుళ్లపల్లి ఎస్సై అశోక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఎఫ్టీఈవో ప్రోగ్రాంకి మరిపెడ టీచర్ ఎంపిక

అక్షరదర్బార్, మరిపెడ: మరిపెడ తెలంగాణ మోడల్ స్కూల్ టీజీటీ ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు సోన్‌బన్ ఆంథోనీ డిసౌజా అమెరికా ఫుల్‌బ్రైట్ టీచింగ్ ఎక్సలెన్స్ అండ్ అచీవ్‌మెంట్ (ఎఫ్టీఈవో) ప్రోగ్రాంకి ఎంపికయ్యారు. సెప్టెంబర్ 10న నార్త్ కరోలినా విశ్వవిద్యాలయం, గ్రీన్స్‌బోరోలో ఆరు వారాల ఫెలోషిప్ ప్రారంభించనున్నారు. ప్రపంచవ్యాప్తంగా వేలాది దరఖాస్తుల్లో డిసౌజా భారతదేశం నుండి ఎంపికైన ఏడుగురిలో ఒకరు. మహబూబాబాద్ జిల్లా నుండి ఈ గౌరవం పొందిన ఏకైక ప్రతినిధి కావడం విశేషం.



# సిద్ధాపూర్ పాఠశాలలో ఎమ్మెల్యే నాగరాజు తనిఖీ

అక్షరదర్బార్, హసన్ పర్తి: వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శనివారం సిద్ధాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో మౌలిక సదుపాయాలను పరిశీలించగా ఉపాధ్యాయులు, విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారు 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడి క్రమశిక్షణ, సమయపాలన, కష్టపడి చదవడం వంటి సూచనలు ఇచ్చారు. ఉపాధ్యాయులను గౌరవిస్తూ ఉత్తమ సేవలందించిన వారికి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే నాగరాజు పాఠశాలకు నూతన భవనం నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయించగా, భవిష్యత్తులో విద్యార్థులు



సమాజానికి ఉపయోగపడే విధంగా అభివృద్ధి చెందాలని హామీ ఇచ్చారు.

# మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

అక్షరదర్బార్, మొగుళ్లపల్లి: ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి బీజేపీ శ్రేణులు శనివారం మొగుళ్లపల్లి సెంటర్లో పాలాభిషేకం చేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు మోరే వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మోరే రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. జీఎస్టీ స్లాబ్‌లను తగ్గించి దేశ ప్రజలకు ముందుగానే దీపావళి సంబరాలు అందించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా, మండల, బూత్ స్థాయి నాయకులు పాల్గొన్నారు.



# విద్యకు ప్రథమ ప్రాధాన్యం

**–ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

అక్షర దర్బార్, భూపాలపల్లి: జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనన్నారు. విద్యా బోధనలో ఆధునిక మార్పులకు ప్రభుత్వం కృషి చేస్తోందని, రానున్న రోజుల్లో ఉపాధ్యాయులను విదేశాలకు పంపే ఆలోచన ఉందని తెలిపారు. సర్కారు పాఠశాలల్లో సీటు కావాలనే పరిస్థితి తేవడమే ప్రభుత్వ లక్ష్యమని, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక నిధులు వినియోగిస్తామని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర గొప్పదని అభినందించారు. కార్యక్రమంలో 33 మంది ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.



# అధికారుల నిర్లక్ష్యంతో డబ్బుల కోసం కూలీల నిరీక్షణ

అక్షర దర్బార్, చిట్యాల: మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంలో పని చేసిన కూలీలకు నేటివరకు కూలి డబ్బులు అందలేదని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ ఆరోపించారు. మార్చి–జూన్ వరకు ఎండలో పనిచేసిన కూలీలకు ఇప్పటికీ చెల్లింపులు జరగకపోవడం అధికారుల నిర్లక్ష్యమేనని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని కూలీల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు.







# బై బై.. బడా గణేశా !

**వైభవంగా ఖైరతాబాద్ గణపతి నిమజ్జన వేడుకలు**

**అక్షరదర్బార్, హైదరాబాద్: హైదరాబాద్లోని ఖైరతాబాద్ లో భక్తుల పూజలు అందుకున్న శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతి (బడా గణపతి) గంగమ్మ ఒడికి చేరుకున్నాడు. శనివారం సరిగ్గా మధ్యాహ్నం 1.30 గంటలకు పోలీసుల బందోబస్తు మధ్య జీహెచ్ఎంసీ గణనాథుడిని నిమజ్జనం చేశారు. గణపతి నిమజ్జన ప్రక్రియను చూసేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు బారులుతీరారు. దీంతో నగర నడిబొడ్డున ఉన్న హుస్సేన్ సాగర్ ప్రాంతం జన సందోహంగా మారింది. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన మహా గణపతి శోభాయాత్ర రాజ్‌దూత్ సర్కిల్, టెలిఫోన్ భవన్, తెలుగు తల్లి ఫ్లై ఓవర్, తెలంగాణ సచివాలయం, ఎన్టీఆర్ గార్డెన్స్ మీదుగా మధ్యాహ్నం 12.05 గంటలకు బాహుబలి క్రేన్ వద్దకు చేరుకున్నది. అక్కడ భక్తులుఉ మహా గణపతికి మహా హారతి ఇచ్చి హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనం చేశారు. 1:45 గంటలకు నిమజ్జన ప్రక్రియ ముగిసింది.**

# మెరుగైన సేవలే లక్ష్యం

*** పోలీస్ కంట్రోల్ రూంను సందర్శించిన సీపీ**

అక్షరదర్బార్, హనుమకొండ: వరంగల్ పోలీస్ కమిషనర్ సున్‌ప్రీత్ సింగ్ శనివారం పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూంను సందర్శించారు. ఈ సందర్శనలో ఆయన కంట్రోల్ రూంలో పనిచేస్తున్న సిబ్బందితో మాట్లాడి, అత్యవసర కాల్స్ స్వీకరణ, స్పందన విధానం, డయల్ 100 కార్యకలాపాలను సమీక్షించారు. ప్రజల నుండి వచ్చే ప్రతి కాల్‌ను అత్యంత జాగ్రత్తగా, తక్షణమే స్పందిస్తూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని సిబ్బందిని సీపీ ఆదేశించారు. ముఖ్యంగా అర్ధరాత్రి సమయాల్లో పెట్రోలింగ్ నిర్వహించే పోలీస్ అధికారులు, సిబ్బందిని సమన్వయం చేస్తూ అత్యవసర పరిస్థితుల్లో అప్రమత్తతతో విధులు నిర్వహించాలని, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించి, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఎటువంటి పరిస్థితుల్లోనైనా కంట్రోల్ రూం 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండి, అత్యవసర పరిస్థితుల్లో తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.

# GST పన్ను తగ్గింపులు చరిత్రాత్మకం: నాగరాజు

అక్షర దర్బార్, టేకుమట్ల: కేంద్ర ప్రభుత్వం తీసుకున్న GST పన్ను తగ్గింపు చరిత్రాత్మకమని బీజేపీ మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజు గౌడ్ అన్నారు. మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పన్ను తగ్గింపు నిర్ణయం మధ్యతరగతి, దిగువ మధ్యతరగతికి భారీ ఊరటనిచ్చిందని తెలిపారు. వ్యవసాయ యంత్రాలు, ఎరువులు, ఆరోగ్య భీమా, జీవిత భీమా సహా అనేక విభాగాల్లో పన్నులు తగ్గించడం ప్రజల ఆదరణను మరింత పెంచుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండారి సమ్మయ్య, గాజుల అజయ్, కూర సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# హత్య కేసులో ఆరుగురి నిందితులకు రిమాండ్

అక్షర దర్బార్ భూపాలపల్లి క్రైమ్ : గత నెల 4 రోజున నమోదైన కిడ్నాప్ కేసులో, కిడ్నాప్ కి గురైన ఎండి బాసిత్ అనే వ్యక్తిని పాత కక్షలు మనసులో పెట్టుకొని ఆరుగురు వ్యక్తులు కలిసి హతమార్చినట్లు భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు శనివారం విలేకరులకు తెలిపారు . ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ ఆరుగురు నిందితులు ఏ1) రాదపాక భాస్కర్ భూపాలపల్లి ఏ2) బుస్స ప్రశాంత్ శాంతినగర్ భూపాలపల్లి, ఏ3) గాజుల కుషాల్ శాంతినగర్, భూపాలపల్లి. ఏ4) పందిల్ల శ్రవణ్ అలియాస్ పవన్ s/o కనక రాజు, ఏ5) బరిగల ప్రణయ్ నివాసం: యాదవ్ కాలనీ భూపాలపల్లి, ఏ6) చొప్పరి నవీన్ సుభాష్ కాలనీ, భూపాలపల్లి, లుకలిసి మృతున్ని కార్లో తీసుకొని మేడారం శివారులో గల అటవి ప్రాంతానికి తీసుకువెళ్లి. అక్కడ కత్తితో పొడిచి చంపి, ఆ తర్వాత మృతదేహం పై పెట్రోల్ పోసి అంటించారని ఆయన తెలిపారు. ఈ నేరంలో పాల్గొన్న పైన తెలిపిన ఆరుగురిని అదుపులోకి తీసుకొని విచారణ జరిపి, అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఆయన తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో డీఎస్పీ సంపత్ రావు భూపాలపల్లి పట్టణ సిఐ డి నరేష్ కుమార్ భూపాలపల్లి ఎస్ఐ సాంబమూర్తి మరియు ,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు వీరే..

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఉత్తమ ఉపాధ్యాయుగా ఎంపికైన వారి పేర్లను శనివారం జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ ప్రకటించారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిలో రాజబోయిన భిక్షపతి (వేములపల్లి), లింగంపల్లి రాజేశ్వర రావు (అకినేపల్లి), అబ్దుల్ రహీం (పర్లపల్లి), కళ్యాణి(మొగుళ్లపల్లి), మోడెం మధుసూదన్ (పిడిసిల్ల), తోటపల్లి మహేష్ (మొట్లపల్లి), పొన్నోజు వేణుమాధవ్ (మేదరమెట్ల), బోగి రాజ్‌కుమార (పెద్దకోమటిపల్లి), వేషాల లావణ్య (అరేపల్లి)లను డీఈవో శనివారం ప్రకటించారు. ఉత్తమ ఉపాధ్యాయులకు ఎంఈవో లింగాల కుమారస్వామి అభినందనలు తెలిపారు.

# సూర్య, చంద్ర గ్రహణాలపై అవగాహన

అక్షర దర్బార్, భూపాలపల్లి: సంకల్ప్ ప్రైమ్ స్కూల్ విద్యార్థులు శనివారం అంబేద్కర్ చౌరస్తాలో ప్రజలకు సూర్య, చంద్ర గ్రహణాలపై అవగాహన కల్పించారు. గ్రహణాల వెనుక వాస్తవం, మూఢనమ్మకాలు, ఆహార భద్రత మరియు జాగ్రత్తలపై వివరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ఎం.ఎస్. మూర్తి, శివనారాయణ, ప్రిన్సిపాల్ భవితతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.






# మీ గొంతుక!
# మీ నమ్మకం!

## అక్షర దర్బార్

ప్రతి అక్షరం.. ప్రజా సంక్షేమం!

## ఎందుకు అక్షర దర్బార్?

- **నిజమైన వార్తలు** : నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వార్తలను అందిస్తాం.
- **మీ సమస్యల పరిష్కారం** : స్థానిక సమస్యల నుండి ప్రభుత్వ పథకాల అమలు వరకు, మీ ప్రతి సమస్యను వెలుగులోకి తెస్తాం.
- **సమాజహితమే లక్ష్యం** : ప్రజల గొంతుకగా మారి, సామాజిక బాధ్యతతో పనిచేస్తాం.
- **ఈ-పేపర్ అందుబాటులో** : ఎక్కడ ఉన్నా, ఎప్పుడైనా మీ వార్తలను చదవండి.

**డిజిటల్ విప్లవంలో భాగంకండి!**

"అక్షర దర్బార్" ఈ-పేపర్ కోసం QR కోడ్‌ను స్కాన్ చేయండి.
వేగంగా, సులభంగా వార్తలను పొందండి.

**ప్రతిరోజూ మీ ఇంటికి, మీ మనసుకి చేరువగా "అక్షర దర్బార్"!**

# మీ నమ్మకమే మా బలం!

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, Padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State.
Editor : VEMULA RAJESHWAR RAO, Email : akshardarbarnews@gmail.com, Office No:7680992278 *RNI N0.TELTEL/2022/81915